

# మనం

చిత్తూరు | తిరుపతి

ఆదివారం 8 ఫిబ్రవరి 2026

4 పేజీలు




## తెలుగుదేశం పార్టీ అండే...కార్యకర్తల కుటుంబానికి భరోసా

- ఎమ్మెల్యే పులివర్తి నాని.
- కీ. శే.గంగపల్లి భాస్కర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత.



తిరుపతి రూరల్: తెలుగుదేశం పార్టీ విజయానికి అహర్నిశల కష్టపడిన ప్రతి కార్యకర్త కుటుంబాలకు ఎల్లప్పుడూ టిడిపి అండగా నిలిచి భరోసా ఇస్తుందని, ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్( నాని) అన్నారు. శని వారం రఘునాథ రిసార్ట్స్ లోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సీనియర్ టిడిపి నాయకుడు కీ. శే. గంగపల్లి భాస్కర్ కుటుంబానికి పార్టీ సభ్యత్వం పై మంజూరు చేసిన ఆర్థిక సహాయం చెక్కును . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రగిరి పట్టణం కావమ్మగుడి వీధికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు కీ శే. గంగపల్లి భాస్కర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఎమ్మెల్యే పులివర్తి నాని పార్టీ అధినాయకుల దృష్టికి తీసుకెళ్లడంతో తెలుగుదేశం పార్టీ వీరాభిమాని గంగపల్లి భాస్కర్ కుటుంబాన్ని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లు రూ.2 లక్షల రూపాయలు మంజూరు చేశారని తెలిపారు. టిడిపి అధిష్టానం మంజూరు చేసిన ఆర్థిక సహాయం చెక్కును గంగపల్లి భాస్కర్ భార్య గంగపల్లి దేవకి అందజేసి భరోసా కల్పించామన్నారు. తెలుగుదేశం పార్టీ మా కుటుంబాన్నికి ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నందుకు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నానీలకు, కూటమి పార్టీల నాయకులందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వి రమేష్ రెడ్డి, డాక్టర్ వాసు, నాయకులు పాల్గొన్నారు.

## టీటీడీ విశ్రాంత ఉద్యోగి కబ్జా నుండి మా ఇంటిని విడిపించండి

- టిటిడి ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలి
- బాధితులు సుధీర్, శ్రీధర్ ఆవేదన



తిరుపతి ప్రెస్ క్లబ్ పిబ్రవరి 7 మనం న్యూస్ : టీటీడీ విశ్రాంత ఉద్యోగి కబ్జా నుండి మా ఇంటిని విడిపించండి మాకు టిటిడి ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని బాధితులు సుధీర్, శ్రీధర్ ఆవేదన వెక్తం చేశారు . శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వాల్లు మాట్లాడుతూ తిరుమల వైకుంఠం1 నిర్మించడానికి గాను1972 ప్రాంతంలో పూటకూళ్ళమెట్ట, సాదూరు మఠం ప్రాంతంలో ఉన్న తమను ఆర్ బి సెంటర్ ఏర్పాటుచేసి టిటిడి14/156 ఇంటిని కె.సుబ్బరత్నమ్మకు కేటాయిస్తూ ప్రొసీడింగ్స్ ఇచ్చిందని,తాము తాళం వేసిన సదరు ఇంటిలో టీటీడీ విశ్రాంత ఉద్యోగులు అయిన నాగభూషణం అలియాస్ టోకి,జయమ్మ,ఆమె కుమార్తె విజయలక్ష్మి దౌర్జన్యంగా తాళాలు పగలగొట్టి కబ్జా చేశారని బాధితులు సుధీర్, శ్రీధర్ వారు ఇరువురు చెప్పారు. నాగభూషణం భార్య విజయలక్ష్మి సుబ్బరత్నమ్మ తన తల్లి అంటూ ప్రచారం చేసుకుంటోందని, వాస్తవానికి సుబ్బరత్నమ్మకు సంతానం లేదన్నారు. హక్కుదారులైన మాపై బెదిరింపు ధోరణితో వ్యవహరించడమే కాకుండా ఇటీవల టీటీడీ చేపట్టిన సర్వేలో తమను హక్కుదారులుగా రికార్డుల్లో చూపాలంటూ టీటీడీ సిబ్బందిని కూడా ప్రలోభ పెట్టడానికి ప్రయత్నం చేశారని ఆరోపించారని తెలిపారు. టిటిడి రెవిన్యూ,సర్వే విభాగం వారు నిష్పక్షపాతంగా వ్యవహరించి14/156 ఇంటికి సుబ్బరత్నమ్మ మరణానంతరం లీగల్ హైర్ లుగా తమను గుర్తించి తమ వద్ద ఉన్న రికార్డులను పరిశీలించి మా పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు.సుమారు13 సంవత్సరాలుగా దౌర్జన్యంగా తమకు చెందిన ఇంటిలో ఉంటూ,మా వస్తువులను అన్నింటినీ ఇంటి బయట పడవేసి ఉపయోగానికి పనికిరాకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సుబ్బరత్నమ్మ యోగక్షేమాలను చివరి అంకం వరకు చూసిన తమపై వీలునామా రాసి మరణించిందని తెలిపారు. దౌర్జన్యంగా ఇంటిలో తిష్టవేసిన టిటిడి విశ్రాంత ఉద్యోగులు నాగభూషణం, జయమ్మ, ఆమె కుమార్తె విజయ లక్ష్మిలపై టిటిడి ఉన్నతాధికారులు తగిన విచారణ జరిపి చర్యలు తీసుకుంటూ, లీగల్ హైర్ లు అయిన తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## భారత రాజ్యాంగమే ఈ దేశ సమధర్మ గ్రంథం.

- ఎస్సీ,ఎస్టీ దాడుల పట్ల ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి ముద్దాయిలకు శిక్షలు పడేలా చూడాలి, ఎస్సీ ఎస్టీ పథకాలను పునరుద్ధించాలి.
- బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేసి రాజ్యాంగ చట్టబద్ధత కల్పించాలి.
- ముస్లిం క్రిస్టియన్ దాడుల పట్ల ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేసి, రాజ్యాంగబద్ధ చట్టబద్ధత కల్పించాలి.
- జనం మనది బలం మనది ఏకమైతే రాజ్యం మనది.
- బహుజన సేన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ చందు.






కుప్పం ఫిబ్రవరి 7 మనం న్యూస్ : రాష్ట్రంలోఈ దేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం క్రైస్తవులు పట్ల జరుగుతున్న అన్ని రకాల దాడుల పట్ల రాజ్యాంగబద్ధ తిరుగుబాటు తప్పదని బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ చందు హెచ్చరించారు శనివారం కుప్పం పట్టణంలో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన బహుజనుల రాజ్యాంగ హక్కుల సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ఈయన ప్రసంగించారు మాట్లాడుతూ దేశంలో మత విద్వేషం పెరిగిపోతుందని ముస్లింల పైన క్రైస్తవుల పైన అంబేద్కర్ స్త్రీల పైన కమ్యూనిస్టుల పైన బిజెపి ఆర్ఎస్ఎస్ నేతలు తీవ్రమైన దాడులకు పాల్పడుతున్నారని వీరు ఆరోపించారు. రాజకీయ నాయకులు విద్వేషపూరిత ప్రసంగాల ద్వారా ముస్లింల పైన క్రిస్టియన్లు పైన అత్యంత తిరుగుబాటు విద్వేషాలు రెచ్చగొట్టి దేశంలో మతపరమైన శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తున్నారని వీరు ఆరోపణ చేశారు. భారతదేశ రాజ్యాంగ లౌకికత్వ స్ఫూర్తికి విఘాతం కలిగించేలా బిజెపి,ఆర్ఎస్ఎస్,బజరంగ్ దళ్ వ్యవహరిస్తున్నాయని వీరు దుయ్యబట్టారురాష్ట్రంలో ఎస్సీ ఎస్టీల పరిస్థితి మరింత ఘోరంగా తయారైందని ప్రభుత్వాలు మారుతున్న దాడులు హత్యలు వివక్ష కొనసాగుతూనే ఉన్నాయని, ఎస్సీ ఎస్టీ దాడుల పట్ల ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి, కర్నూల్ లో జరిగిన కే ఎన్ రమేష్ హత్యాకాండ కేసు గాని రాష్ట్రంలో జరుగుతున్న దాడులు గాని సత్వర న్యాయం జరగలేక నీరుగారి పోతున్నాయని వీరు ఆవేదన చెందారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు ప్రత్యేకంగా చూడడానికి స్పెషల్ డిఎస్పీ లను రద్దు చేయడం, దీనిపైన పెద్ద ఎత్తున పోరాటం రాష్ట్రవ్యాప్తంగా బహుజనసేన చేసి ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన ఇంతవరకు స్పెషల్ డిఎస్పీలను ఏర్పాటు చేయకపోవడం విచారకరమని ఆవేదన చెందారు.ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులు చదువుకుంటున్న హాస్టల్ పరిస్థితి మరింత ఘోరంగా ఉందని, వీరి కోసం ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించి మిస్ చార్జీలు పెంచి పౌష్టికాహారాన్ని అందించాలని ఈ కార్యక్రమం ద్వారా మీరు డిమాండ్ చేశారు. కళాశాలలో జరుగుతున్న కుల వివక్షకు కేంద్ర ప్రభుత్వం యుజిసి బిల్లును తీసుకొచ్చిందని ఈ బిల్లును బహుజనసేన స్వాగతిస్తుందని.. ఈ బిల్లు అమలులో చట్టపరమైన దోషాలు లేకుండా చూసుకోవాలని వీరు కోరారు. మోహన్ బాబు యూనివర్సిటీలో విద్యార్థి నాయకుల కిడ్నాప్తంతాన్ని గుర్తు చేస్తూ కళాశాల యాజమాన్యం పైన బౌన్సర్లు పైన చట్టపరమైన శిక్షలు పడేలా పోలీస్ డిపార్ట్మెంట్ వ్యవహరించాలని ఇందుకు కారణమైన మోహన్ బాబు మంచు విష్ణు గారిని కూడా అరెస్టు చేయాలని వీరు పోలీస్ డిపార్ట్మెంట్ ని కోరారుప్రభుత్వాలు ఇతర వర్గాలు చేస్తున్న దాడుల పట్ల ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం క్రైస్తవ ప్రజలు ఓపిక నశించిపోయి తిరుగుబాటు చేయడానికి సిద్ధమయ్యారని అందుకు నాంది కుప్పం నుంచే మొదలవుతుందని ఈ ప్రమాదం జరగకుండా ప్రభుత్వాలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వీరు హెచ్చరించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు కుప్పం నడిబొడ్డున ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి తదుపరి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ముస్లీం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జాఫర్ అలీ,హుస్సేన్,మహ్మద్ సలీమ్,క్రిస్టియన్ ఐక్యవేదిక డి. జాన్,ఎస్టి నాయకులు శేఖర్,బహుజన సేన చిత్తూరు జిల్లా అధ్యక్షులు, బుర్ర స తీష్, గోవింద ప్ప, శివ , వేణు, కుమార్, హ రికృష్ణ , భాను ప్రకాష్,వెంకటేష్,సుధాకర్,శశి మరియుఎస్సీ ఎస్టీ బీసీ క్రిస్టియన్ ముస్లిం సోదరులతో సభా ప్రాంగణం నిండిపోయి భారత రాజ్యాంగం వర్ధిల్లాలి అంటూ మారుమరోగింది ఈ కార్యక్రమంలో.ఎస్సీ, ఎస్టీ బీసీ ముస్లిం క్రైస్తవ సమాజం నుంచి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తులతో కలిసి అన్నప్రసాదం స్వీకరించిన టిటిడి నూతన ఈవో





తిరుమల,ఫిబ్రవరి 7,మనం న్యూస్:టిటిడి ఈవో ఎం. రవిచంద్ర, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తో కలిసి శనివారం మాతృశ్రీ తరిగొండ వేంగమాంబ అన్నప్రసాద భవనాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా భక్తులతో కలిసి అన్నప్రసాదం స్వీకరించిన ఈవో, అనంతరం భక్తులతో నేరుగా మమేకమై అన్నప్రసాదం రుచి, నాణ్యత, పరిమాణం, వడ్డన విధానాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈవో వద్ద భక్తులు తమ సంతృప్తిని వ్యక్తం చేశారు.తదుపరి అన్నప్రసాద విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగులతో, ప్రత్యేకంగా శ్రీవారి సేవకులతో ఈవో మాట్లాడి వారి సేవలను అభినందించారు.అనంతరం తాగునీరు, ఆహార పరీక్షా ప్రయోగశాలను సందర్శించిన ఈవో, వివిధ ప్రమాణాలపై ఆహార పదార్థాల పరీక్షా ప్రక్రియను ఏవిధంగా నిర్వహిస్తారో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా ఆక్టోపస్ భవనం నుండి కృష్ణతేజ సర్కిల్ వరకు ఉన్న బయటి క్యూ లైన్లను పరిశీలించిన అనంతరం ఈవో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ ను సందర్శించారు. అక్కడ రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, హెడ్ కౌంట్ తదితర విశ్లేషణ వ్యవస్థలను పరిశీలించారు. ఈ సందర్భంగా అమెరికాలో ఉన్న దాత వి. జయప్రకాశ్ తో వర్చువల్‌గా మాట్లాడారు.అనంతరం పీఏసీ-5ను సందర్శించిన ఈవో, లాకర్లు, కల్యాణకట్ట, అన్నప్రసాదం, స్మార్ట్ షూ కీపింగ్ సెంటర్ వంటి సౌకర్యాలను పరిశీలించి, భక్తుల సౌకర్యార్థం మరింత సమర్థవంతంగా వినియోగించుకునేందుకు సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.







## కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మకు తిరుపతిలో ఘనస్వాగతం....

- రేణిగుంట మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రేమ్ రెడ్డి, రాజా రాయల్..

రేణిగుంట మనం ఫిబ్రవరి7: తిరుపతి పర్యటనకు విచ్చేసిన కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మకు ఈరోజు తిరుపతి విమానాశ్రయం వద్ద ఘనస్వాగతం లభించింది. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ సూచనల మేరకు, తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మంత్రికి పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రేణిగుంట మండలఅధ్యక్షులు,ఉపాధ్యక్షులు, ప్రేమ్ రెడ్డి, రాజా రాయల్ మంత్రిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల అధ్యక్షులు ప్రేమ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పురుషోత్తం, పట్టణ అధ్యక్షుడు నరేష్ రాయల్, యువమోర్చా శ్రీకాంత్, మండల ఇన్చార్జ్ మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏతేంద్ర రెడ్డి, ఉదయ్, వేణుగోపాల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## తిమ్మమ్మ మర్రిమాను ప్రాంగణంలో శ్రీ కృష్ణదేవరాయల విగ్రహావిష్కరణ

తిమ్మమ్మ మర్రిమాను మనం న్యూస్ ఫిబ్రవరి 07: పాల్గొన్న సుగవాసి ప్రసాద్ బాబు మరియు ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ రాయలవారి ఆశయాలను చాటుతున్న సేవా సమితి కృషి అభినందనీయం - సుగవాసి ప్రసాద్ బాబు నంబుల పూలకుంట శ్రీ సత్యసాయి జిల్లా నంబుల పూలకుంట మండలం గూటిబైలు గ్రామంలో వెలసిన జగత్ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిమ్మమ్మ మర్రిమాను ప్రాంగణంలో శ్రీ కృష్ణదేవరాయల విగ్రహాన్ని శనివారం ఘనంగా ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు, స్థానిక ఎమ్మెల్యే శ్రీ కందికుంట ప్రసాద్ కైవార్యం Dr MS జయరాం గారు, అన్నమయ్య జిల్లా బీజేపీ అధ్యక్షులు సాయి లోకేష్ హాజరయ్యారు బలిజ సంఘం నాయకులతో కలిసి వారు విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సుగవాసి ప్రసాద్ బాబు మాట్లాడుతూ తెలుగు జాతి గర్వించదగ్గ గొప్ప పాలకుడు శ్రీ కృష్ణదేవరాయలని ఆయన విగ్రహాన్ని ఈ పవిత్ర పుణ్యక్షేత్రంలో ఆవిష్కరించడం సంతోషదాయకమని పేర్కొన్నారు రాయలవారి హయాంలో కళలు సాహిత్యం మరియు ధర్మం వర్ధిల్లాయని అదే బాటలో మనమందరం పయనించాలని పిలుపునిచ్చారుకార్యక్రమంలో సేవా సమితి ప్రతినిధులు బలిజ సంఘం ముఖ్య నాయకులు మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు




## రాష్ట్ర హక్కులను కాలరస్తు ఉన్నత విద్యను విధ్వంసించే బిల్లు

రాయచోటి మనం న్యూస్ ఫిబ్రవరి 07: వికసిత్ భారత్ శిక్షా అధిష్ఠాన్–2025' బిల్లును వెనక్కి తీసుకోవాలి కేంద్ర బడ్జెట్లో విద్యకు 10% నిధులు కేటాయించాలి విశ్వవిద్యాలయ స్వయం ప్రతిపత్తి రక్షించి,విద్యలో సామాజిక న్యాయం హామీ ఇవ్వాలి ఇది రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా, రాష్ట్రాల హక్కులు కాలరాయడమే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం లో బంగ్లా సర్కిల్ నందు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటేశ్వరరావు పట్టణ నాయకులు బ్రహ్మతేజ మధు ధన శ్రీకాంత్ అనిల్ మణికుమార్ నారాయణ తదితరులు పాల్గొన్నారు

# శ్రీమాన్ వేటూరి ప్రభాకర్ శాస్త్రి ప్రజ్ఞా ప్రభాకరుడు - డా. ధూళిపాళ ప్రభాకర కృష్ణమూర్తి

- ఘనంగా శ్రీమాన్ వేటూరి ప్రభాకరశాస్త్రి 138వ జయంతి



తిరుపతి, ఫిబ్రవరి 7,మనం న్యూస్:శ్రీమాన్ వేటూరి ప్రభాకర్ శాస్త్రి ప్రజ్ఞా ప్రభాకరుడని, యోగ మార్గాన్ని అనుసరించారని టిటిడి పురాణేతిహాస ప్రాజెక్ట్ ప్రత్యేకాధికారి డా. ధూళిపాళ ప్రభాకర కృష్ణమూర్తి అన్నారు. వేటురి వారికి యోగబలం, సంకల్ప బలం మూలంగా ఇన్ని రచనలు చేయగలిగారని, ఎన్నో పరిశోధనా గ్రంథాలను పరిష్కరించారని ప్రశంసించారు. శ్రీమాన్ వేటూరి ప్రభాకర్ శాస్త్రి 138వ జయంతి సందర్భంగా శనివారం ఉదయం తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో సాహితీ సదస్సు నిర్వహించారు.అనంతరం బహుముఖ ప్రజ్ఞాశాలి బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రి అనే అంశంపై హైదరాబాద్ విశ్వవిద్యాలయం విశ్రాంతాచార్యులు ఆచార్య రేమళ్ళ వేంకటరామకృష్ణ శాస్త్రి మాట్లాడారు. వేటూరి వారు శాసన పరిశోధకులుగా, సాహిత్య పరిశోధకులుగా, భాషావేత్తగా, యోగి సత్యమునిగా, కవిగా, పండితునిగా తన బహుముఖ ప్రజ్ఞను చాటారని తెలియజేశారు.అటు తర్వాత, తాళ్ళపాక కవుల సాహిత్య ఉద్ధరణలో వేటూరి వారి కృషి అనే అంశంపై శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం ప్రాచ్య పరిశోధనా సంస్థ ప్రతినిధి డా. టి. రాజశేఖర్ మాట్లాడారు. వేటూరి వారి కరస్పర్శ తగలనిదే అన్నమాచార్యుల సంకీర్తనలు వెలుగులోకి రాలేదని, తొలి తెలుగు కవయిత్రి తాళ్లపాక తిమ్మక్క కూడా వేటూరి వారి ద్వారానే వెలుగులోకి వచ్చారన్నారు. తాళ్లపాక వాంగ్మయాన్ని సంపూర్ణంగా వెలుగులోకి తీసుకురావాలని సంకల్ప బలంతో పనిచేశారని కొనియాడారు. వేటూరి వారు టీటీడీకి అందించిన సేవలు, శ్రీ తాళ్ళ పాక అన్నమాచార్యులు శ్రీ వేంకటేశ్వర స్వామి పై రచించిన కీర్తనలు వెలుగులోకి తేవడానికి చేసిన పరిశోధనల గురించి వక్తలు గుర్తు చేసుకున్నారు.

ముందుగా అన్నమాచార్య కళామందిరంలో శ్రీమాన్ వేటూరి ప్రభాకర శాస్త్రి గారి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి సాహితీ సదస్సును ప్రారంభించారు.

అంతకుముందు, శ్రీమాన్ వేటూరి ప్రభాకరశాస్త్రి 138వ జయంతి సందర్భంగా శనివారం శ్వేత భవనం ఎదురుగా, టీటీడీ ప్రాచ్య కళాశాలలో ఉన్న వేటూరి విగ్రహాలకు అన్నమాచార్య ప్రాజెక్ట్ స్పెషల్ ఆఫీసర్ డా. మేడసాని మోహన్, ఎస్వీ ఓరియంటల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. సీతారామారావు, అన్నమాచార్య ప్రాజెక్ట్ డైరెక్టర్ డా. సి. లత, అధ్యాపకులు పుష్పమాలలు సమర్పించారు..

# పేద ప్రజల గుండెచప్పుడు.... ప్రజా నాయకుడు గాలి ముద్దు అన్న.

- ప్రజల గుండెల్లో తిరుగులేని మహా నేత ముద్దన్న.
- ముద్దన్న..... ప్రజలు నిన్ను మరోవరన్నా....
- వెంకట్రామాపురంలో ఘనంగా గాలి ముద్దుకృష్ణమ నాయుడు 8 వర్ధంతి వేడుకలు





రామచంద్రపురం: పేద ప్రజల గుండెచప్పుడు.... ప్రజా నాయకుడు ప్రజల గుండెల్లో తిరుగులేని స్థానం పొందిన మహానేత...మాజీ మంత్రి స్వర్గీయ గాలి ముద్దుకృష్ణమనాయుడని తనయుడు, నగిరి శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్ అన్నారు. శనివారం మండలంలోని వెంకట్రామాపురం గ్రామంలో ముద్దు కృష్ణమ స్మారక ఘాటు వద్ద 8 వ వర్ధంతి వేడుకలు టిడిపి నాయకులు, ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ముద్దు కృష్ణమ ఘాట్ ను పుష్పాలతో విశేషంగా అలంకరించారు. అనంతరం నగిరి శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్, ఎమ్ ఎస్ ఎం ఈ రాష్ట్ర డైరెక్టర్ ఎన్ చిన్నబాబు, మాజీ జెడ్పిటిసి అబ్బూరి దేవానందనాయుడులు మాజీ మంత్రి స్వర్గీయ గాలి ముద్దుకృష్ణమనాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ గాలి ముద్దుకృష్ణమ నాయుడు ప్రజాసేవలో ఆదర్శప్రాయుడని, పుత్తూరు నగిరి నియోజకవర్గాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరుస్మరణీయమని కొనియాడారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ ఎన్ చినబాబు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రిగా, ఎమ్మెల్యేగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవ తన జీవిత లక్ష్యంగా పనిచేసి ప్రజల గుండెల్లో తిరుగులేని మహానేతగా ముద్దుకృష్ణమనాయుడని పేర్కొన్నారు. మాజీ జడ్పిటిసి అబ్బూరి దేవానందనాయుడు మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అటవీ, విద్యాశాఖ మంత్రిగా పేద ప్రజల అభ్యున్నతికి ముద్దన్న చేసిన సేవలు మరువలేనివన్నారు. ముద్దన్న.... పేద ప్రజలు నిన్ను మరువరన్నా అంటూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కరుణాకర్, వెంకటేశు సంజీవి, వెంకటప్ప నాయుడు, తుంగా భాస్కర్ నాయుడు, వసంత కుమార్ నాయుడు స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో

# తిరుమల లడ్డూ అంశంపై తీవ్ర విమర్శలు రామ శ్రీనివాస్




రాయచోటి మనం న్యూస్ ఫిబ్రవరి 07: రాయచోటి జనసేన పార్టీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం జనసేన పార్టీ సీనియర్ నేత రామ శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజాసేవ పేరుతో అధికారాన్ని అడ్డం పెట్టుకొని తిరుమల లడ్డూ అంశంలో హిందూ భక్తుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందని తీవ్రంగా మండిపడ్డారు తిరుమల లడ్డూ వంటి అత్యంత పవిత్రమైన అంశాన్ని రాజకీయంగా ఉపయోగించుకోవడం తగదని వ్యాఖ్యానించారు ఈ ఘటనపై వైసీపీ పార్టీ నేతలు వెంటనే భక్తులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈ వ్యవహారాన్ని జనసేన పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని రామ శ్రీనివాస్ తెలిపారు అలాగే ఇటీవల రాత్రి రోజా జోగి రమేష్ ఇద్దరూ మాట్లాడిన సంభాషణను ప్రజలు విన్నారని, ఆ సంభాషణలో వారు తప్పును ఒప్పుకున్నట్లుగా స్పష్టమైందని పేర్కొన్నారు భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు తిరుమల లడ్డూ కల్తీ అంశం అత్యంత బాధాకరం – పీఓసీ సమన్వయకర్త మయాన మహమ్మద్ అలీ ఖాన్ విమర్శలు రాయచోటి పీఓసీ సమన్వయకర్త మయాన పటాన్ మహమ్మద్ అలీ ఖాన్ రాయచోటి ప్రెస్ క్లబ్ లో మాట్లాడుతూ ఎంతో పవిత్రమైన తిరుమల క్షేత్రంలో లడ్డూ కల్తీ జరిగిందని ఇది భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే అంశమని ఆవేదన వ్యక్తం చేశారు తిరుమల వంటి అత్యంత పవిత్ర స్థలంలో ఈ తరహా ఘటన చోటుచేసుకోవడం చాలా బాధాకరమని పేర్కొన్నారు ఈ విషయంలో వైసీపీ ప్రభుత్వం బాధ్యత వహించాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు అలాగే ప్రస్తుత కూటమి ప్రభుత్వ అభివృద్ధిని చూడలేకే వైసీపీ నేతలు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు భక్తుల విశ్వాసాలకు భంగం కలిగించే చర్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని మహమ్మద్ అలీ ఖాన్ తెలిపారు

ఈ కార్యక్రమంలో చిన్నారి జయరాం బుడ్డా నాగభూషణ్ ప్రదీప్ జెట్టి వెంకటేష్ బుల్లెట్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో

# ఘనంగా మాతా రమా భాయ్ జయంతి వేడుకలు.







మదనపల్లె, ఫిబ్రవరి 7,మనం న్యూస్: చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నడపబడుతున్న ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల చిన్నారులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు చైతన్య స్వచ్ఛంద స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ కవితా రాణి అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి. వి. సుబ్రహ్మణ్యం బాబు మాతారమా భాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాతారమా బాయి ఔన్యత్యం గురించి ఉపన్యాసాలు పాటలతో ముత్తు ఆంగ్ల మధ్యమ విద్యార్థులు అలరించడమే కాకుండా ఆమె అడుగుజాడల్లో నడుస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి. వి.సుబ్రహ్మణ్యం బాబు మాట్లాడుతూ నేటి తరానికి ప్రతి తల్లి ప్రతి బిడ్డకు ఎంత ఆదర్శవంతురాలో ఆనాటి రమాబాయి త్యాగం ఎంతోమందికి స్ఫూర్తిదాయకం. కావున ప్రస్తుత తల్లి పాత్ర పోషిస్తున్న వారు ప్రతి ఒక్కరు ఆమె అడుగుజాడల్లో నడవాలని కొనియాడారు. చైతన్య స్వచ్ఛంద సేవ సంస్థ జనరల్ సెక్రెటరీ కవిత రాణి మాట్లాడుతూ ఆమె 1935 మే 27 చివరి పలుకులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తో మాట్లాడుతూ ఈ దేశంలో ప్రతి బిడ్డను మీ కొడుకుగా భావించి ఈ పని చేయండి మీ తెలివితేటలతో జ్ఞానంతో భారతీయ సమాజాన్ని ఆకట్టుకోండి ఎవరూ విద్యను కోల్పోకూడదు జ్ఞానం యొక్క దీపం వెలిగించాలి సదర్మం తో రాబోయే తరానికి విద్య సంస్కృతిని అందించండి సామాన్య ప్రజలు కూడా అధికారాన్ని కలిగి ఉండాలి దేశ రాజ్యాంగాన్ని ఈ విధంగా రూపొందించండి అని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి చెప్పి ఆమె తుది శ్వాస విడిచారు అని తెలియజేసి ఆమెలా ప్రతి ఒక్కరు సమాజం కోసం ఎంతో కొంత త్యాగాన్ని ఇవ్వవలసిందిగా కోరారు.

## అభయ- భవిత పది సూత్రాలను

# స్కూల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన



కలికిరి, ఫిబ్రవరి 7,మనం న్యూస్: కలికిరి పట్టణంలోని తపస్య స్కూల్ లో అభయ ఫౌండేషన్ వారి అభయ- భవిత పది సూత్రాలను స్కూల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన సదస్సులో పాల్గొన్న మదనపల్లె కు చెందిన ధాత్రి ఫౌండేషన్ నిర్వాహకురాలు స్వాతి చక్రపాణి. పిల్లలందరికీ అర్థమయ్యే చిన్న నాటిక, ప్రాక్టికల్స్, మరియు ఒంటరిగా ఉన్నప్పుడు ఉండాల్సిన జాగ్రత్తలు, ఇబ్బందికి గురైనప్పుడు పాటించవలసిన ధైర్య సాహసాలు, ఉపయోగించవలసిన రక్షణ సామాగ్రి, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్లు, మొదలగు వాటి ద్వారా పిల్లలందరినీ అప్రమత్తత చేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో అభయ- భవిత సర్టిఫైడ్ ట్రైనర్ Dr. స్వాతి చక్రపాణి, తపస్య అకాడమీ ఫౌండర్ రామాంజనేయులు, తపస్య స్కూల్ టీచర్స్ & స్టాఫ్ 24 మంది , మరియు500 మందికి పైగా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు... తపస్య స్కూల్లోని టీచర్ భారతి మాట్లాడుతూ సురక్షితంగా ఉండటానికి ప్రవేశపెట్టిన ఈ పది సూత్రాలను తెలియజేయడం పిల్లలకి వాళ్లకి అవగాహన కల్పించడం చాలా సంతోషంగా ఉందని పిల్లలు మరింత ధైర్యంగా ముందుకు వెళతారని, ఇంత చక్కటి కార్యక్రమాలను ప్రవేశపెట్టిన అభయ ఫౌండేషన్ హైదరాబాద్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు..



# వినాయక స్వామిని దర్శించుకున్న చెన్నె హైకోర్టు న్యాయమూర్తి జ్యోతి రామన్ కుటుంబ సభ్యులు


పూతలపట్టు కానిపాకం ఫిబ్రవరి 7 మనం న్యూస్: వరసిద్ధి వినాయక స్వామిని శనివారం చెన్నై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జ్యోతి రామన్ కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకున్నారు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఆలయ సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు ఉన్నారు.


# సచివాలయం లో పని సేయు ఆరోగ్యకార్యకర్తలు వైద్య ఆరోగ్య శాఖ పనులుమాత్రమే చేయాలి :



పూతలపట్టు ఫిబ్రవరి 7 మనం న్యూస్:సచివాలయంలో పనిచేసే ఆరోగ్య కార్యకర్తలు వైద్య ఆరోగ్య శాఖ పనులు మాత్రమే చేయాలని పూతల పట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిహెచ్ ఓ లక్ష్మీనారాయణ శనివారం తెలిపారు ఈ సందర్భంగా ఆయన పూతలపట్టు విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా లో పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్తలు గతంలో సచివాలయంలో పనిచేస్తున్నారని తెలియజేశారు అలా కాకుండా ఆరోగ్య శాఖ పనులు మాత్రమే చేయవలసి ఉంటుందని ఈ విషయమై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలియజేశారు శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు విన్నవించినట్లు ఆయన తెలిపారు ఉత్తర్వులు అములు సేయించాలని జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వానాధికారి కి చిత్తూరు పబ్లిక్ హెల్త్ , మెడికల్ వారికి ఉత్తర్వులు దాడి చేయమని విన్నవించినట్లు తెలిపారు కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ చిత్తూరు జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ కార్యదర్శి జ్ఞానశేఖర్ మోమోరాండం ఇచ్చి మండల అభివృద్ధి అధికారులకు సెక్రటరీ లకు ఉత్తర్వులు ఇవ్వాలని కోరమన్నారు కొందరు మండల అభివృద్ధి అధికారులు సెక్రటరీ లు మీకు జీతాలు నిలుపు తాముసస్పెండ్ సేస్తాము అనిబెదిరెస్తున్నాముజీతాలు ఇచ్చేది మేము సెప్పినట్లు మీరు పనిచేయాలని బెదిరిస్తున్నారు ఈ విషయాన్ని జిల్లా ప్రజా పరిషత్ మెడికల్ హెల్త్ అధికారి గారికిగారికి విన్నవించినట్లు తెలిపారు అందుకు ఆయన స్పందించి టెలి కాన్ఫరెన్స్ లో వారికి తెలియపరుస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు ఈకార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ మెడికల్ ఎంప్లాయిస్ జోనల్ కార్యదర్శి శ్రీనివాసమూర్తి ఎన్జీవో చిత్తూరు తాలూకా అధ్యక్షులు బానుప్రకాష్ నారాయణ పాల్గొన్నారు

# కాణిపాకం ఆలయంలో గణపతి హోమం నిత్య కళ్యాణోత్సవం





పూతలపట్టు కాణిపాకం ఫిబ్రవరి 7 మనం న్యూస్:శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవాలయంలో శనివారం గణపతి హోమం నిత్య కళ్యాణోత్సవం నిర్వహించారు నిత్య కళ్యాణోత్సవం పాల్గొనడానికి భక్తులు 300 రూపాయలు టికెట్లు కొని వినాయక స్వామి నిత్య కళ్యాణం తిలకించారు వినాయక స్వామి దర్శనం కోసం వచ్చిన భక్తులందరూ గణపతి హోమాన్ని నిత్య కళ్యాణోత్సవాన్ని తిలకించారు అర్చకులు వేదమంత్రాలు చదివి భక్తులను దీవించారు భక్తులందరూ మొక్కలను మొక్కుకొని స్వామివారిని దర్శనం చేసుకుని వెళ్లారు హోమం చేయడం కోసం వచ్చిన భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు అందించారు

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి: సీఐటీయూ



శ్రీకాళహస్తి రూరల్, ఫిబ్రవరి 07,మనం న్యూస్: కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను, చట్టాలను కాలరాసే విధంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12న జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో సార్వత్రిక సమ్మె గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం పుల్లయ్య మాట్లాడుతూ కేంద్రంలో మోడీ తీసుకొచ్చిన లేబర్ కోడ్ లు కార్మికుల పాలిట మరణ శాసనంగా మారనున్నాయన్నారు. కార్మికులను కట్టు బానిసలుగా చేసే లేబర్ కోడ్ ల రద్దుకు, పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రక్షించుకునేందుకు సమ్మెలో కార్మికులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలనీ, కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలనీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశ, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులు, విఓఎ, ఆర్ పి తదితర స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనీ, ముఠా, ఆటో బిల్డింగ్, తోపుడుబళ్ళు, గ్రిగ్ వర్కర్స్ లాంటి అసంఘటిత రంగ కార్మికులకు పిఎఫ్, ఇఎస్ ఐ, ఇన్సూరెన్స్ తో కూడిన సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, గంధం మణి, వెంకటేష్, వేణు, రేవతి, గురునాధం, రాజా, అన్వర్ బాషా, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సత్య ప్రమాణాలు నిలయంరాజనాల బండ పై విశేష పూజలు



చౌడేపల్లి ఫిబ్రవరి 7 మనం న్యూస్: రాష్ట్రంలోని సత్య ప్రమాణాలకు పేరుగాంచిన మండలంలోని రాజనాల బండ పై శనివారం విశేష పూజలు జరిగాయి టీటీడీ ఆధ్వర్యంలో ఉదయాన్నే ప్రధానార్చకులు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో శ్రీ నరసింహ స్వామి క్షేత్రపాలకుడు ప్రసన్న ఆంజనేయ స్వామికి విశేష పూజలు నిర్వహించారు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కొందరు ప్రమాణాలు చేయగా మరికొందరు వాయిదాలు వేసుకొని వెళ్లారు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయంలో భక్తుల రద్దీ కనిపించింది విశేష సంఖ్యలో వచ్చిన భక్తులకు టీటీడీ సిబ్బంది సేవలు అందించారు



## త్యాగానికి మరో పేరు రమాబాయి అంబేడ్కర్ 128వ జయంతి.

పీలేరు ఫిబ్రవరి 7 మనం న్యూస్.మౌనవిప్లవానికి,సహనానికి, త్యాగానికి, ప్రతి రూపమైన రమాబాయి128వ జయంతి సందర్భంగా కాకులారం పల్లి పంచాయతీ కోళ్ల ఫారం గ్రామ మహిళలతో కలిసి శనివారం ఉదయం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకుంట శ్రీనివాసులు, తుమ్మల ధరణ్ కుమార్, కిల్లావిజయ్ కుమార్ పురుషోత్తం,లు మాట్లాడుతూమాత రమాబాయి త్యాగానికి ప్రతిరూపం,సహనానికి చిరునామా,బాబా సాహెబ్ అంబేడ్కర్ గమ్యానికి వెన్నుముకగా నిలిచిన మహాసాధ్వి ఆ మహా తల్లిని అందరూ ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని అన్నారు.ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ బెల్లం వెంకటరమణ,.గట్టప్ప జెట్టి మల్లికార్జున, రవీంద్ర మల్లికార్జున, ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## చంద్రగిరి కైలాస ధామం నిర్మాణానికి రూ 1 లక్ష రూపాయలు విరాళం

- డబ్బులను కమిటీ సభ్యులకు అందజేసిన దాత కస్తూరమ్మ.
- కస్తూరమ్మ ప్రత్యేక ధన్యవాదాలు ఎమ్మెల్యే పులివర్తి నాని, కైలాస ధామం కమిటీ సభ్యులు.



తిరుపతి రూరల్: చంద్రగిరిలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కైలాస ధామం నిర్మాణానికి దాతలు విరాళాలు అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. శనివారం తిరుపతి రూరల్ మండలం రఘునాథ రిసార్ట్స్ లోని టిడిపి కార్యాలయంలో విరాళానికి చెందిన నగదును ఎమ్మెల్యే పులివర్తి నాని ద్వారా కమిటీ సభ్యులకు అందజేశారు. చంద్రగిరి మండలం మల్లయ్యపల్లి గ్రామానికి చెందిన కీ.శే శంకరయ్య భార్య కస్తూరమ్మ చంద్రగిరి పట్టణంలో నిర్మిస్తున్న కైలాస ధామంకు లక్ష రూపాయలు విరాళం డబ్బులను అందజేసినందుకు కమిటీ సభ్యులు, ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి సత్కరించారు.

## వడ్లమూడి లక్ష్మమ్మకు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నివాళులు




చంద్రగిరి ఫిబ్రవరి 7 మనం న్యూస్:చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీ రవణప్పగారిపల్లికి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు వరలక్ష్మీ తల్లి లక్ష్మమ్మ శుక్రవారం రాత్రి ఆకస్మిక మరణం చెందారు. ఆ విషయం తెలుసుకున్న రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి,స్థానిక నాయకులు,స్థానికులతో కలిసి 90 ఏళ్ల ఆ వృద్ధురాలి భౌతిక కాయానికి దహనకార్యక్రమాలు జరిగే పొలంవద్దకు వెళ్లి,పూర్తి అయిన అనంతరం ఇంటివద్ద ఉన్న కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.హర్షిత్ రెడ్డి తోపాటు నివాళి అర్పించిన వారిలో పార్టీ నేతలు వైఎస్ యంపిపి వెంకటరత్నం,అగరాల దేవారెడ్డి,కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి,చెంగల్రాయులు, కసాగోపాల్, సిహెచ్ రెడ్డెప్ప,అమాస నాగేశ్వరరావు, సుదర్శన్,హిమగి,స్థానికులు వున్నారు.

## కీరమం ద జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సిఆర్పి విశ్వనాథం జెర్సీలు యూనిఫారాలు పంపిణీ




బంగారు పాల్యంఫిబ్రవరి 7 మనం న్యూస్ మండల కేంద్రమైన కీర మంద గ్రామపంచాయతీ పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో శనివారం చదువుతున్న విద్యార్థులకు కోకో గేమ్స్ లో శిక్షణ పొందున్న తల్లిదండ్రులకు జెర్సీలు (యూనిఫారాలు) సిఆర్పి విల్వనాదం. వీడి దేవేంద్ర. ఆర్థిక సహాయం అందించారు. విద్యార్థులు బాగా చదివి మంచి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి. షబీర్ ఖాన్. పట్టాభి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## బూడిదైన టమాటా సీడ్ కట్టెలు రూ.1.65 లక్షల నష్టం



కురబలకోట, ఫిబ్రవరి 7, మనం న్యూస్: టమాటా సీడ్ కట్టెలకు నిప్పంటించడంతో కాలి బూడిదైన సంఘటన కురబలకోట మండలం కవుతంపల్లి సమీపంలో శనివారం వేకువ జామున చోటు చేసుకుంది. బాధిత రైతు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు... మండలంలోని అంగళ్ల గ్రామం కవుతంపల్లికి చెందిన ఆవుల రవీంద్రకు సమీపంలోని బైపాస్ పక్కన పొలంలో ఏడు వేల టమాటా సీడ్ కట్టెలు నిల్వ చేశారు. శనివారం వేకువ జామున మంటలు వ్యాపించాయి. తెలిసిన వారు సమాచారం ఇవ్వడంతో అక్కడికి వెళ్లి చూడగా అప్పటికే కట్టెలు పూర్తిగా కాలిపోయాయి. కళ్లెదుటే రైతు కష్టార్జితం మంటల్లో కాలిపోవడంతో నిస్సహాయుడిగా మారాడు. రూ.1.65 లక్షల విలువ చేసే కట్టెలు పూర్తిగా కాలిపోవడంతో బాధిత రైతుకు నష్టం వాటిల్లింది. ఇతనికి మరో రైతుతో మధ్య భూ వివాదం నడుస్తోంది. ఈ కారణం చేతే గుర్తు తెలియని వారు టమాటా కట్టెలకు నిప్పంటించి ఉంటారని బాధిత రైతు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తగు చర్యలు తీసుకుని నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. విచారించి తగు చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మధు రామచంద్రుడు తెలిపారు.



## విద్యార్థుల భవిష్యత్తు ఉత్తమంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ప్రధాన మైనదని: ఎమ్మెల్యే నల్లారి.

పీలేరు ఫిబ్రవరి 7 మనం న్యూస్: పీలేరు శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీలో మనబడి మన భవిష్యత్తునిధులతో జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత ఉర్దూ పాఠశాల 173 మంది విద్యార్థులు 17 మంది ఉపాధ్యాయులతో నిర్వహిస్తున్న నూతన భవనాన్ని 1 కోటి 85 లక్షల 62 వేల వ్యయంతో శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముస్లిం మైనార్టీ విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు చంద్రబాబు నాయుడు ఉర్దూ పాఠశాలల బలోపేతం అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ ఉర్దూ భాష బోధన మదర్సా నవీన విద్యా పథకం ద్వారా ఉర్దూ టీచర్లు విద్యా వాలంటీర్లను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని అన్నారు. పీలేరు నియోజకవర్గంలో గ్రామస్థాయి నుండి పట్టణం వరకు ఏ సమస్య ఉన్న సమస్యకు పరిష్కార మార్గం చూపించి, నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు నల్లారి కుటుంబం కట్టుబడి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.అనంతరం విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోట్ బుక్కలు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ జమీల బేగం తెలుగుదేశం నాయకులు కోటపల్లి బాబు రెడ్డి ఏఎంసీ చైర్మన్ పురం రామ్మూర్తి మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, అమరనాథ్ రెడ్డి, పోలిశెట్టి సురేంద్ర, జీవి రవికుమార్, కొత్తపల్లి శ్రీనాథ్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ గోళ్ళ కిషోర్ నాయుడు, మైనార్టీ కార్యనిర్వహక కార్యదర్శి సౌకత్ ఆలి, పాత బస్టాండ్ క్లస్టర్ ఇంచార్జి ఇస్మాయిల్ కో క్లస్టర్ మహబూబ్బాషా, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కిరణ్మయి మండల తహసిల్దారు శివకుమార్, ఎంపీడీవో శివశంకర్ ఎంఈఓ సుబ్రహ్మణ్యం, పద్మావతి అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అధికారిని అనురాధ సిఆర్పిలు మురళీధర్ నాగరాజు మాధవి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## పరమహంస యోగానంద విద్యాలయలో 10 వ తరగతి వీడ్కోలు సమావేశం




శాంతిపురం మండలం ఫిబ్రవరి 7 మనం న్యూస్: స్థానిక మండల పరిధిలోని శ్రీ శ్రీ పరమహంస యోగానంద విద్యాలయంలో వైభవంగా వీడ్కోలు సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ప్రిన్సిపాల్ ఆజాద్ హుస్సేన్, వైస్ ప్రిన్సిపాల్ పార్థీవులు,షమీం,అక్షతా,యన్. నారాయణరెడ్డి, కె.ప్రతాప్ పాల్గొన్నారు.అతిథులు పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించిమాట్లాడుతూ విద్యార్థులు విద్యను రోజు వారి కార్యక్రమాలతో పాటు చక్కగా నేర్చుకొని, విద్యతో పాటు విలువలు, బాధ్యతలు* తెలుసుకొని నడుచుకోవాలని, ప్రతి ఒక్క విద్యార్థి దేశానికి ఒక శాస్త్రవేత్త లాగా తయారవ్వాలని ఆకాంక్షించారు. జీవితంలో ప్రతి ఒక్క విద్యార్థి తమ లక్ష్యం కోసం చక్కగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని,విద్యార్థులకు తమ ఉపన్యాసం ద్వారా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా సరస్వతీ పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పది మరియు తొమ్మిదవ తరగతి ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు, విద్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా క్రీడోత్సవం






కుప్పం ఫిబ్రవరి 7 మనం న్యూస్:కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో క్రీడోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని జాతీయ పతాక ఆవిష్కరణతో కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్. సునీల్ రాజ్ ప్రారంభించారు. అనంతరం విద్యార్థినీ-విద్యార్థుల మార్చ్ పాస్ట్ అభివందనం నిర్వహించారు.ఈ క్రీడోత్సవంలో వివిధ రకాల ఇండోర్ మరియు అవుట్ డోర్ క్రీడా పోటీలు ఎంతో వైభవంగా జరిగాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ ప్రతిభను ప్రదర్శించి క్రీడా స్ఫూర్తిని చాటారు. ఈ సందర్భంగా డా. ఎన్. సునీల్ రాజ్ మాట్లాడుతూ, చదువుతో పాటు ఆటలు కూడా ఎంతో ముఖ్యమని, అవి శారీరకంగా, మానసికంగా ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని విద్యార్థులకు సూచించారు.క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకు బహుమతులు ప్రదానం చేశారు. యూనివర్సిటీ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల టార్చ్ రన్ ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. ఎస్. భాస్కరన్, ఫిజికల్ డైరెక్టర్ సతీష్, వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ కి స్వాగతం పలికిన డా. చంద్రప్ప.



శ్రీకాళహస్తి, పిబ్రవరి 07,మనం న్యూస్.కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ కి తిరుపతి జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్పస్వాగతం పలికారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంట విమానాశ్రయం కు కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ తిరుపతి లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ 2026 విశ్లేషణ మీడియా మిత్రులకు సమావేశానికి విచ్చేసిన సందర్భంగా రేణిగుంట విమానాశ్రయం వద్ద డాక్టర్ చంద్రప్ప,జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్,బిజెపి నాయకులతో కలిసి స్వాగతం పలికారు.

## పేదలకు స్వెటర్లు - భక్తులకు భోజనాలు శ్రీవారి భక్తులకు సేవలు



తిరుపతి ఫిబ్రవరి 7 మనం న్యూస్ : పేదలకు లెటర్లను టిఫిన్ ప్యాకెట్లు వాటర్ బాటిల్స్ అలాగే శ్రీ వెంకటేశ్వర స్వామి వారి భజన మందిరంలో భక్తులకు భోజనాలను శ్రీవారి భక్తులు జైపాల్ (హర గోవింద్ ) జగన్నాథం దాతలు బాలాజీ కార్యక్రమాలను జగన్నాథం ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక మున్సిపల్ పార్క్ పక్కన వారం జరిగే కార్యక్రమంలో భాగంగా ఈ శనివారం టిఫిన్ ప్యాకెట్లు వాటర్ బాటిల్స్ తో పాటు పగలు ఎండలు రాత్రిపూట చలెలు ఉదయాన 6:30 గంటలకే అక్కడికి వచ్చే పేదవారికి చలికి పేదవారికి స్వెటర్లను పంచిపెట్టామని అలాగే కొత్త వీధిలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి భజన మందిరంలో భక్తులకు భోజనాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ లాంటి కార్యక్రమానికి స్థానికులు తమ పుట్టినరోజు వంటి శుభకార్యాలకు ఇటువంటి కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తే శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో వారి కుటుంబ సభ్యులు వాళ్లు ఆరోగ్యంగా సంతోషంగా ఉంటారని అలాగే వారి ద్వారా కొంతమంది ఆనందంగా ఆరోజు గడుపుతారని దాతలు గమనించి ఇటువంటి కార్యక్రమాలకు సహాయం అందించాలని కోరారు . పేదలకు స్వెటర్లు పెంచిన కార్యక్రమానికి ఇతర దేశాలలో ఉన్నటువంటి దాతలు విద్యాసాగర్ హిమబిందు సహస్ర ల సహకారంతో పద్మ, కార్యక్రమంలో పాల్గొని సహాయం అందించారు . ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ పీలయ్య, రోహిత్, హేమావతి, శ్వేతా చంద్రమౌళి లు పాల్గొన్నారు.

## బి.కొత్తకోటలో అదృశ్యమైన యువతి

బి.కొత్తకోట ఫిబ్రవరి 7 మనం న్యూస్ : బి.కొత్తకోటలో అదృశ్యమైన యువతి వెళ్లిన 18 సంవత్సరాల వయసు గల యువతి వివరాలు ఇలా ఉన్నాయిబి కొత్తకోట మండలం, బిసి కాలనీలో కాపురముండు మహమ్మద్ హుస్సేన్, వయస్సు 55 సంవత్సరాలు, తండ్రి -సత్తార్ సాబ్ ఇతను కూలి పనివలన జీవనము. ఇతనికి ఒక కుమార్తె , కుమారుడు సంతానము. కుమార్తె ఆర్షియా, వయసు 18 సంవత్సరాలు, ఇంటర్మీడియట్ వరకు చదివి ప్రస్తుతం ఇంటి వద్దనే ఉంటుంది. ఆర్షియా 5.2.2026 వా తేదీ మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఇంటిలో ఎవరూ లేనప్పుడు, తన తల్లిదండ్రులు చెప్పకుండా ఇంటి నుండి ఎక్కడికో వెళ్లిపోయినది.ఇంతవరకు తిరిగి ఇంటికి రాలేదు. మహమ్మద్ హుస్సేన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ



చంద్రగిరి:శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. ఆలయంలో ఫిబ్రవరి 08 నుండి 16వ తేదీ వరకు జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలకు శనివారం సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు పుణ్యాహవాచనం, మృత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణ కార్యక్రమాలు నిర్వహించారు. నేడు కళ్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలకు ధ్వజారోహణంశ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలకు ఫిబ్రవరి 8న ఉదయం 8.15 నుండి 8.35 గంటల మధ్య కుంభ లగ్నంలో ధ్వజారోహణం జరుగనుంది. ముందు తిరుచ్చి ఉత్సవం నిర్వహిస్తారు. రాత్రి 7 నుండి 8 గంటల వరకు పెద్దశేష వాహనసేవ జరుగనుంది. శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు.

## భూసార పరీక్షల మేరకు ఎరువులను వాడండి.




రామచంద్రపురం:మామిడి రైతులు పొలాలలో భూసార పరీక్షలను బట్టి సేంద్రియ ఎరువులను వాడాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త పి సుధాకర్ తెలిపారు. శనివారం మండలంలోని నెత్తకుప్పం గ్రామ పంచాయతీలో కొకా కోలా ఫౌండేషన్ వారి సౌజన్యంతో రాస్ ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం చేపట్టిన మామిడి ప్రదర్శన క్షేత్రాలను కెవికె శాస్త్రవేత్తలు సందర్శించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాస్త్రవేత్త సుధాకర్ మామిడిలో మట్టి సేకరణ మరియు భూసార పరీక్షల ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. భూసార పరీక్షల ఆధార పోషక యాజమాన్యంతో అధిక నాణ్యమైన దిగుబడి సాధ్యమవుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు అనిల్ కుమార్, రాస్ సిబ్బంది సాయి చంద్ర బాబు, నీరజ్, కీషోర్ పాల్గొన్నారు.

## విజయలక్ష్మి కి నివాళులు అర్పించిన అంజూరు శ్రీనివాసులు.



శ్రీకాళహస్తి, పిబ్రవరి 07,మనం న్యూస్. పట్టణంలోని జెట్టిపాళెం చంద్రశేఖర్ వర్మ సతీమణి విజయలక్ష్మి అనారోగ్యంతో మరణించారు. ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియచేశారు. ఆయన తో పాటు కంట ఉదయ్ కుమార్,శివ తదితరులు సంతాపం తెలియజేశారు.



## లేబర్ కోడ్ పై బుక్లెట్ ఆవిష్కరణ చేసిన సీఐ టీ యూ.

సత్యవేడు, పిబ్రవరి 07,మనం న్యూస్.కేంద్ర ప్రభుత్వ కార్మిక,రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సత్యవేడు మండల సిపిఎం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సిఐటియు రాష్ట్ర కమిటీ ప్రచురించిన బుక్లెట్లను పారిశుద్ధ్య కార్మికుల తో కలసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మెలుగు రమేష్ మాట్లాడుతూ కార్మిక చట్టాల్లో ఇప్పటివరకు ఉన్న కార్మిక హక్కులైనా కనీస వేతనం,విశ్రాంతి ఆరోగ్య భద్రత ఎనిమిది గంటల పని విధానం,ఉద్యోగ భద్రత,పదోన్నతి, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం సంక్షేమ పథకాల అమలును ఈ కొత్త లేబర్ కోడ్ శరమగీతం పాడిందని పేర్కొన్నారు.కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు కార్మికుల జీవనానికి ఉరితాడుగా మారిందని అభివర్ణించారు.ఈ నేపథ్యంలో కార్మికుల హక్కులను పరిరక్షించడంలో భాగంగా లేబర్ కోడ్ పై సిఐటియు రాష్ట్ర కమిటీ ప్రచురించిన బుక్లెట్లను ఆవిష్కరించి కార్మికులకు పంచి పెడుతున్నట్లు తెలిపారు. కార్మికులందరూ ఈ బుక్లెట్లను చదివి చైతన్యవంతులై లేబర్ కోడ్ రద్దుకై ఫిబ్రవరి 12వ తేదీన జరగనున్న దేశవ్యాప్త సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు అరుణాచలం, యువజన సంఘ నాయకుడు టంగుటూరు మురళి,మండల కెవిపిఎస్ మండల కార్యదర్శి విజయ్ భాస్కర్,గ్రీన్ అంబాసిడర్ యూనియన్ కార్యదర్శి మునస్వామి,మండల వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు కృష్ణయ్య,అనిల్ కుమార్, సత్యవేడు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్ర కార్మిక సంఘ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యం అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

సోమల ఫిబ్రవరి 7 మనం న్యూస్:రాస్ మత్తు వ్యసనపరుల పునరావాస కేంద్రం



కౌన్సిలర్ నాగరాజు ఆధ్వర్యంలో శనివారం మద్యం మరియు ఇతర మత్తు పదార్థాలపై వలన కలిగే నష్టాలపై సోమల జడ్పీ హైస్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం హేమ సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసులో మత్తుకు దగ్గర అయి జీవితం నాశనం చేసుకుంటున్నారని అలా కాకూడదని మనం మన పరిసరాల లో ఎవరైనా మత్తుకు బానిస అయి ఉంటే పాపా నాయుడుపేట పునరావాస కేంద్రానికి తరలించాలని అన్నారు. అలాగే కౌన్సిలర్ నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసులో మంచిగా ఎదగాలంటే దురలవాట్లకి దూరంగా ఉండాలని కుటుంబానికి అండగా అంటూ తల్లిదండ్రులకి వారి పనుల్లో సహాయ సహకారాలు అందించాలని చదువుకున్న బడికి కన్నవారికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం వసంత, శోభరాణి, మమత, కరుణా నిధి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ

- ఫిబ్రవరి 8న ధ్వజారోహణం

తిరుపతి(టిటిడి), ఫిబ్రవరి 7,మనం న్యూస్: తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి



వార్షిక బ్రహ్మోత్సవాలకు శనివారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. ఫిబ్రవరి 8 నుండి 17వ తేదీ వరకు ఆలయంలో బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. అంకురార్పణం సందర్భంగా శనివారం సాయంత్రం మూషిక వాహనంపై శ్రీ వినాయకస్వామివారు పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఆ తరువాత శాస్త్రోక్తంగా అంకురార్పణం జరిగింది. ఫిబ్రవరి 8న ధ్వజారోహణం :ఫిబ్రవరి 8న ఉదయం 6.05 గంటలకు మకర లగ్నంలో ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. అనంతరం ఉదయం 7 నుంచి 9 గంటల వరకు పల్లకీ ఉత్సవం, రాత్రి 7 నుంచి 9 గంటల వరకు హంస వాహన సేవ జరుగనున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక అధికారి డి. ఫణి కుమార్ నాయుడు, సూపరింటెండెంట్ కె.పి. చంద్రశేఖర్, ఆల య అర్చకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక అధికారి డి. ఫణి కుమార్ నాయుడు, సూపరింటెండెంట్ కె.పి. చంద్రశేఖర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఏడవ వార్షికోత్సవ ఆహ్వానం




రాయచోటి మనం న్యూస్ ఫిబ్రవరి 07: అన్నమయ్య జిల్లా శుద్ధల వాండ్లపల్లి రోడ్డు మార్గంలో వెలిసిన శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దేవస్థానం ఏడవ వార్షికోత్సవ విజయవంతం చేయాలని ఆలయ చైర్మన్ దువ్వూరి నరసింహ చారి వైస్ ప్రెసిడెంట్ సోమవారపు నాగార్జున చారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు రేపు అనగా ఉదయం 10:30 నుండి స్వామివారి కళ్యాణ మహోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవముగా జరగడంతో పాటు మహా మంగళ హారతి, తీర్థ ప్రసాద వినియోగం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును అనంతరం సాయంకాలం నాలుగు గంటలకు స్వామి వారి దేవస్థానం నుండి స్వామివారి ఉత్సవ ఊరేగింపు అంగ రంగ వైభవముగా విద్యుత్ దీపాలంకరణతో మేల తాళాలు మంగళ వాయిద్యాలు భాజా భజంత్రీలు సాంస్కృతిక భక్తి పాటలు వేషాధారణలతో రాయచోటి పట్టణం పురవీధులలో కొత్తపేట జగదంబ సెంటర్ బస్టాండ్ సర్కిల్ కంసల వీధి వరకు కొనసాగి అక్కడ నుండి గాలివీడు రోడ్డు మార్గం మీదగా నాలుగు కులాయిలు కే రామాపురం చౌడేశ్వరి దేవస్థానం కొత్తపేట మీదగా దేవస్థానం వరకు ఊరేగింపు కొనసాగుతుంది ప్రతి ఏడాది కూడా స్వామివారి ఊరేగింపు కార్యక్రమం పోలీసు వారి సహకారంతో కమిటీ సభ్యుల సమిష్టి సహకారంతో ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతం చేయడం జరిగింది.ఈ ఏడాది కూడా పోలీసు వారి సహకారంతో విజయవంతం చేస్తామని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు కావున పట్టణ పుర ప్రజలు ఇతర ప్రాంత ప్రజలు స్వామివారి కళ్యాణం ఊరేగింపు కార్యక్రమం విచ్చేసి స్వామివారి అనుగ్రహం పొందాలని కోరుకుంటున్నాము సోమారపు నాగార్జునా చారి శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానం వైస్ ప్రెసిడెంట్



## శ్రీ పల్లి కుండేశ్వర స్వామి ఆలయంలో ప్రారంభమైన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు.

సత్యవేడు, పిబ్రవరి 07,మనం న్యూస్. నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీ పల్లి కొండేశ్వర స్వామి ఆలయంలో శనివారం మహాశివరాత్రి మహోత్సవాలు గ్రామ దేవత పూజతో ప్రారంభమైయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గ్రామ దేవత పొన్నమ్మకు వివిధ రకాల అభిషేకాలు నిర్వహించి అమ్మవారిని సుందరంగా అలంకరించి ధూప దీప నైవేద్యాలు మహా హారతులు ఇచ్చారు. గ్రామ పెద్దలు ఉభయదారులుగా వ్యవహరించారు. గ్రామ దేవత పూజ అనంతరం ఫల పుష్పాలను మాడవీధులలో బోర్డు సభ్యులు శ్రీనివాసులు నాయుడు మంగళ వాయిద్యాల మధ్య ఆలయానికి తీసుకువెళ్లారు. ఆలయంలో విగ్నేశ్వర పూజ ఇతర దేవతామూర్తుల వద్ద పూజలు నిర్వహించారు. సాయంత్రం వాహన మండపంలో శ్రీ వినాయక మూర్తి ఉత్సవ మూర్తికి పంచ తీర్థాలతో అభిషేకాలు నిర్వహించారు. పట్టు వస్త్రాలు వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. ఆలయ చైర్మన్ పద్మనాభ రాజు, ఈవో లత, గ్రామ పెద్దల సమక్షంలో వినాయకునికి మహా హారతులు అందించారు. అనంతరం వినాయక స్వామి మూషిక వాహనంపై అలంకరింపబడి మాడవీధులలో మంగళ వాయిద్యాల నడుమ ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గంజాయి కి బానిస కావొద్దు విలువైనజీవితాన్ని కోల్పోవద్దు... సి ఐ హనుమంతప్ప



ఎస్ఆర్ పురం ఫిబ్రవరి 7 మనం న్యూస్ : చిత్తూరు జిల్లా కార్వేటి నగరం సర్కిల్లో ఉన్న ఎస్ఆర్ పురం వెదురుకుప్పం పాలసముద్రం మండలాల్లో గంజాయి కి బానిస కావొద్దు విలువైన జీవితాన్ని కోల్పోవద్దు అని కార్వేటి నగరం సీఐ హనుమంతప్ప అన్నారు శనివారం ఎస్ఆర్ పురం మండలం అనుమానిత ప్రాంతాలలో కార్వేటినగరం సిఐ హనుమంతప్ప ఎస్ఆర్ పురం ఎస్ఐ సుమన్ అకాస్మిక తనిఖీలు నిర్వహించారు.. గ్రామాలలో గ్రామస్తులు యువకులు గంజాయి వాడుతున్నట్లు అమ్ముతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే 9440900689.... 9440900692 కి తెలియజేయాలని అన్నారు.. అలాగే మీ పేర్లను గోప్యంగా ఉంచుతాం ఎవరికి భయపడనవసరం లేదు అని తెలియజేశారు .. అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి ప్రజలకు ఇబ్బంది పెట్టేలా వ్యవహరిస్తే వారి పైన కూడా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హనుమంతప్ప తెలియజేశారు... అనంతరం అనుమానిత ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు అలాగే అనుమానిత వాహనాల పట్ల తనిఖీలు చేపట్టారు

## శ్రీ అర్ధనారీశ్వర స్వామి ఆలయంకు ఇత్తడి గంట విరాళం



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 7, మనం న్యూస్: శ్రీకాళహస్తి కొండమిట్ట వాస్తవ్యులు Y. అనిత రూ.10,434/-ల విలువ గల ఇత్తడి గంటను శ్రీ అర్ధనారీశ్వర స్వామి ఆలయం నందు ఏర్పాటు చేయుటకు ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి గారికి విరాళంగా అందజేశారు.ఆలయ అధికారులు వారికి అంతరాలయ దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేయడమైనది.

## గోసంరక్షణ నిధికి విరాళం అందజేత



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 7,మనం న్యూస్: శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానముచే నిర్వహించబడు చున్న గోసంరక్షణ నిధికి శ్రీకాళహస్తి SDK నగర్ వాస్తవ్యులు వి. రాధికమ్మ రూ.1,00,116/-లు ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డికి విరాళంగా అందజేశారు.ఆలయ అధికారులు వారికి అంతరాలయ దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేయడమైనది.

## నిత్యాన్నదాన పథకానికి విరాళం అందజేత



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 7,మనం న్యూస్: శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానముచే నిర్వహించబడు చున్న నిత్యాన్నదాన పథకానికి కరీంనగర్ వాస్తవ్యులు కాల్వ సందీప్ రూ.1,00,016/-లు ఆలయకార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డికి విరాళంగా అందజేశారు.ఆలయ అధికారులు వారికి అంతరాలయ దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేయడమైనది.

## శ్రీ శనీశ్వర స్వామికి ప్రత్యేక తైలాభిషేకం



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 7,మనం న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయ ఆవరణంలో గల శనివారం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో గల శ్రీ శనీశ్వర స్వామికి ప్రత్యేక తైలాభిషేకం, హారతులు, నైవేద్యంలను ఆలయ అర్చకులచే నిర్వహించడమైనది. తదుపరి పలు రకాల పుష్పాలతో అత్యంత సుందరంగాఅలంకరించడమైనది.సదరు కార్యక్రమంలో ఆలయ అధికారులు భక్తులు పుర ప్రజలు పాల్గొన్నారు.



## ప్రభుత్వాసుపత్రిని పరిశీలించిన బొజ్జల బృందమ్మ.

శ్రీకాళహస్తి, పిబ్రవరి 07,మనం న్యూస్. శ్రీకాళహస్తి ప్రభుత్వాసుపత్రిని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ శనివారం పరిశీలించారు. ఆసుపత్రి పనితీరు, రోగులకు సమయానికి వైద్యం అందుతోందా లేదా, అందుబాటులో ఉన్న సదుపాయాలు సక్రమంగా ఉన్నాయా అనే అంశాలను ఆమె స్వయంగా పరిశీలించారు. శానిటైజేషన్, బాత్రూమ్స్, వార్డులు, రూమ్స్ లోని ఎక్విప్మెంట్స్ ను పరిశీలించి, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచనలు చేశారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, వారి కుటుంబ సభ్యులతో బొజ్జల బృందమ్మ ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రోగుల ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీసిన ఆమె, డాక్టర్లు అందిస్తున్న వైద్యం గురించి కూడా వివరాలు తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని ఆమె స్పష్టం చేశారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూపిలుపు.



శ్రీకాళహస్తి, పిబ్రవరి 07,మనం న్యూస్.కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను, చట్టాలను కాలరాసే విధంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12న జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో సార్వత్రిక సమ్మె గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం పుల్లయ్య మాట్లాడుతూ కేంద్రంలో మోడీ తీసుకొచ్చిన లేబర్ కోడ్ లు కార్మికుల పాలిట మరణ శాసనంగా మారనున్నాయన్నారు. కార్మికులను కట్టు బానిసలుగా చేసే లేబర్ కోడ్ ల రద్దుకు, పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రక్షించుకునేందుకు సమ్మెలో కార్మికులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలనీ, కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలనీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశ, అంగన్వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులు, విఒఎ, ఆర్ పి తదితర స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనీ, ముఠా, ఆటో బిల్డింగ్, తోపుడుబళ్ళు, గ్రిగ్ వర్కర్స్ లాంటి అసంఘటిత రంగ కార్మికులకు పిఎఫ్, ఇఎస్ ఐ, ఇన్సూరెన్స్ తో కూడిన సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, గంధం మణి, వెంకటేష్, వేణు, రేవతి, గురునాథం, రాజా, అన్వర్ బాషా, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైస్ షర్మిలా రెడ్డి సభకు హాజరైన శ్రీకాళహస్తి నేతలు.



శ్రీకాళహస్తి, పిబ్రవరి 07,మనం న్యూస్. తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజకవర్గం, కోట పోలూరు, గ్రామం వద్ద శనివారం నిర్వహించిన ఉపాధి హామీ సంరక్షణ యాత్ర లో శ్రీకాళహస్తి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి పాల్గొన్న ఈ సభకు సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త వెంకటా చలపతి, శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గం రాష్ట్ర అనుబంధ వర్గాలు, మరియు జిల్లా కార్యవర్గం, జిల్లా అనుబంధం వర్గాలు, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండలం అధ్యక్షులు రాహుల్ రాయల్, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, శ్రీకాళహస్తి మండల యువజన అధ్యక్షులు నవీన్, నాగరాజు, మహేష్, సాయి, సారధి,ఆసిఫ్, అరుణ్, చరణ్,మాస్, తదితరులు పాల్గొన్నారు.

## పుత్తూరులో తల్లితోపాటు ఇద్దరు చిన్నారులు మృతి


- కృష్ణానగర్ మూడో వీధిలో విషాద మౌనం



పుత్తూరు, ఫిబ్రవరి 7 మనం న్యూస్ :పుత్తూరు పట్టణం కృష్ణానగర్ మూడో వీధిలో చోటుచేసుకున్న హృదయవిదారక ఘటన స్థానికులను కలిచివేసింది. తల్లి తన ఇద్దరు చిన్నపిల్లలతో కలిసి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పుత్తూరులో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.వివరాల ప్రకారం.. కృష్ణానగర్ కు చెందిన పద్మ (28) తన ఇద్దరు చిన్నారులు తేజ, లాస్యతో కలిసి శనివారం సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో ఆత్మహత్యకు పాల్పడినట్టు సమాచారం. మృతుల్లో తేజ ఒకటవ తరగతి, లాస్య యూకేజీ చదువుతున్నట్లు తెలిసింది.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఘటనకు గల కారణాలపై స్పష్టత రావాల్సి ఉంది. కుటుంబ సభ్యులు, స్థానికుల నుంచి వివరాలు సేకరిస్తున్నారు.పద్మ భర్త శివకుమార్ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నట్లు సమాచారం. ఈ విషాద ఘటనతో కృష్ణానగర్ ప్రాంతం మొత్తం శోకసంద్రంలో మునిగి పోయింది. చిన్నారుల మృతి స్థానికులను తీవ్రంగా కలచివేసింది.

## ధ్రువతారలా నింగికెగసిన వలసారెడ్డి వెంకట రెడ్డి

- అశ్రునాయణాల మధ్య నివాళులర్పించిన ప్రముఖులు
- నేడు రంగన్నగారిగడ్డ, కొల్లాపురమ్మ ప్రాంగణంలో అంత్యక్రియలు




చిన్నగొట్టిగల్లు ఫిబ్రవరి 7మనం న్యూస్: ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టే వలసారెడ్డి కుటుంబం నుంచి ధ్రువతారగా వెలుగొందిన వెంకట రెడ్డి ఫిబ్రవరి 6 వ తేది శుక్రవారం అకాల మరణం చెందారు.బెంగళూరు లో బన్నారి అమ్మాన్ షుగర్ లిమిటెడ్ మాజీ వైస్ చైర్మన్ గా ప్రజలుకు సేవలు అందించారు.ప్రజా సేవే జీవిత పరమార్థంగా బావించి ప్రజలకు సేవలందించిన వలసారెడ్డి వెంకట రెడ్డి ఆయన పార్థివదేహానికి పలువురు అశ్రునయనాలు మధ్య ఘన నివాళులు అర్పించారు.ఆదివారం ఆయన స్వగృహం రంగన్నగారి గడ్డ, కొల్లాపురమ్మ గుడి ప్రాంగణంలో అంత్యక్రియలు జరుగునని వలసా రెడ్డి శివప్రసాద్ రెడ్డి తెలిపారు.